జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
గురువారం | 15 | ఫిబ్రవరి | 2024 పేజీలు: 9



## కాంగ్రెస్‌లో చేరిన సూర్యాపేట మున్సిపాలిటీ అసమ్మతి కౌన్సిలర్లు

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో చేరిక

2





# మాకేదీ గుర్తింపు..?

పదేళ్ల పాటు పార్టీ కోసం కష్టపడ్డాం
ఇతర పార్టీల వారిని చేర్చుకొని అన్యాయం చేయొద్దు
కిందిస్థాయి నాయకత్వాన్ని ప్రోత్సహించాలంటున్న కాంగ్రెస్ శ్రేణులు

నిడమనూరు,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి):పదేళ్ల పాటు కేసులకు భయపడకుండా పార్టీని కాపాడుకున్న తమకు గుర్తింపు దక్కడం లేదని కిందిస్థాయి కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ కోసం పనిచేసిన తమను కాదని.. అధికారంలోకి రాగానే కండువా కప్పుకున్న వారిని అందల మెక్కిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు ఏమాత్రం గుర్తింపు దక్కకుండా కొందరు నాయకులు అడ్డుపడుతున్నారని కాంగ్రెస్ గ్రామ, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు వాపోతున్నారు. కొందరు నాయకులు ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకత్వాన్ని ఏమాత్రం ప్రోత్సహించకుండా అంతా తామే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరుసగా పదేళ్ల పాటు అధికారం లేకున్నా.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత అణగదొక్కినా... కేసులు పెట్టి వేధింపులకు గురిచేసినా.. ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ పార్టీని అధికారంలోకి తేవాలనే లక్ష్యంతో ముందుకు సాగామని కార్యకర్తలు చెబుతున్నారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ను నామరూపాల్లేకుండా ..మిగతా 2లో

## సూర్యాపేట జిల్లాలో హెడ్ కానిస్టేబుల్లు 9 మందికి ఏఎస్ఐలుగా పదోన్నతి

సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్స్ నందు పనిచేస్తున్న హెడ్ కానిస్టేబులు 9 మంది కి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా ప్రమోషన్ లభించింది.ప్రమోషన్ పొందిన సిబ్బంది సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ ప్రమోషన్ పత్రాలను సిబ్బందికి అందించి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపినారు.ఉద్యోగోన్నతి తో పాటుగా బాధ్యతలు పెరుగుతాయని బాధ్యతలు కు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని,పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఎస్పీ తెలిపారు.క్రమశిక్షణతో మెలగాలని,తోటి సిబ్బందిని గౌరవించాలని సమన్వయంతో ముందుకెళ్లాలని కోరినారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ,అదనపు ఎస్పీ నాగేశ్వర రావు,పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమోషన్ పొందిన సిబ్బంది.
1.రాములు,గరిడేపల్లి పిఎస్.
2.వెంకట్ రెడ్డి,ఆత్మకూరు పిఎస్.
3.నర్సయ్య,సూర్యాపేట రూరల్ పిఎస్.
4.డానియల్,ఆత్మకూరు పిఎస్.
5.సాలయ్య, చివ్వె%శీ%ల,పిఎస్.
6.భగవాన్, మోతె పిఎస్.
7.రవీందర్ రెడ్డి,నాగారం పిఎస్.
8.శ్రీనివాస చారి,అర్వపల్లి టౌన్ పిఎస్.
9.శ్రీనివాస్ రెడ్డి, హుజూర్నగర్ పిఎస్.

## కన్నుల పండువగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణ మహోత్సవం

2



## హోంగార్డు నవ కిషోర్ కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి రూ.2 లక్షల ఆర్థిక సహాయం





నల్లగొండ పిబ్రవరి 14 (ప్రజా జ్యోతి): నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ లో హోంగార్డుగా పనిచేస్తు మర్రిగూడ బైపాస్ వద్ద మంగళవారం బీఆర్ఎస్ పార్టీ చలో నల్లగొండ బహిరంగ సభ సందర్భంగా ట్రాఫిక్ క్లియర్ చేస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మెరుగు నవ కిషోర్ కుటుంబానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సీమటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రూ.రెండు లక్షల ఆర్థిక సహాయం చేశారు. అతని మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బుధవారం అన్నేపర్తిలోని మెరుగు నవ కిషోర్ పార్థివదేహాన్ని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,నల్గొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పంపిన రూ. రెండు లక్షల నగదును అందజేశారు.



# మాకేదీ గుర్తింపు..?

**మొదటి పేజీ తరువాయి...**

చేసేందుకు ప్రయత్నించినప్పటికీ ఆహర్నిషలు కష్టపడ్డామని సదరు కార్యకర్తలు అంటున్నారు. తాము పార్టీ కోసం ఇంత కష్టపడితే అధికారంలోకి వచ్చిన వెంటనే బీఆర్ఎస్ నుంచి పలువురు కార్యకర్తలను, నాయకులను చేర్చుకునేందుకు కొందరు నాయకులు ఉత్సాహం చూపుతున్నారని సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు గుర్తింపు ఇవ్వకపోగా ఇలా ఇష్టం వచ్చినట్లు చేరికలను ప్రోత్సహించేందుకు ప్రయత్నించడం మానుకోవాలని కోరుతున్నారు. అధికారం ఉన్న సమయంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులు పెట్టారని.. ఇప్పుడు వారే కాంగ్రెస్ లో చేరేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొంటున్నారు. అలాంటి వారి విషయంలో గ్రామ, మం డల స్థాయి నాయకులను సంప్రదించి నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. ఏకపక్షంగా చేరికలను ప్రోత్సహిస్తే గ్రూపులు పెరిగి పార్టీ దెబ్బ తినే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు పేర్కొంటున్నారు..

**నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత ఇవ్వాలి..**

ఏళ్ల తరబడి పార్టీ కోసం పాటుపడిన తమకు స్థానిక సంస్థల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరుతున్నారు. పార్టీ భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకత్వాన్ని ప్రోత్సహించాలని డిమాండ్ చేస్తున్నారు . పార్టీ కోసం పాటుపడిన శ్రేణులకు ఈ మేరకు భరోసా కల్పిస్తేనే మంచి ఫలితాలుంటాయని, లోక్ సభ ఎన్నికల్లో సైతం మంచి ఫలితాలుంటాయని అంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో సైతం యువ అభ్యర్థులకు అవకాశం కల్పిస్తేనే మేలు కలుగుతుందని చెబుతున్నారు. బీజేపీ ప్రాబల్యం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో యువ నాయకత్వాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని కోరుతున్నారు.

**లోక్ సభ ఎన్నికల్లో నష్టం జరిగే అవకాశం!**

బీఆర్ఎస్ నుంచి చేరికలను ప్రోత్సహిస్తే కాంగ్రెస్ కు లాభం జరగకపోగా నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పార్టీ శ్రేణులు అంటున్నారు. గ్రూపులు పెరిగి నిబద్ధత కలిగిన కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందని పలువురు వ్యాఖ్యానించారు.దీంతో చివరకు పార్టీ సైతం అభాసుపాలవుతుందని చెబు తున్నారు. శాసనసభ ఎన్నికల సమయంలో సైతం పార్టీలో కోవర్టుల కారణంగా అనేక ఇబ్బందులు పడ్డామని వాపోతున్నారు. కోవర్టులకు చెక్ పెట్టడంతో పాటు, బయట పార్టీల నుంచి వచ్చే నాయకులను, కార్యకర్త లను చేర్చుకోకుండా ఉంటేనే ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేసే అవకాశముంటుందని అంటున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన సూర్యాపేట మున్సిపాలిటీ అసమ్మతి కౌన్సిలర్లు

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో చేరిక.**
**దామన్న నాయకత్వంలో సమర్థవంతంగా పనిచేస్తాం**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి):అంతా అనుకున్నట్టే జరిగింది టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన కౌన్సిలర్లు బుధవారం హైదరాబాదులో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి సమక్షంలో సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి నాయకత్వంలో వారు కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వ 10 సంవత్సరాల కాలంలో అవినీతి రాజ్యమేలుందని దానికి సూర్యాపేట మున్సిపాలిటీలో కూడా అభివృద్ధి పేరిట భారీ ఎత్తున అవినీతి జరిగిందని ఆరోపించారు నూతనంగా పార్టీలోకి చేరిన కౌన్సిలర్లు ఇదివరకే పార్టీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లతో సమన్వయంతో పని చేస్తూ ప్రజా సమస్యల పై పోరాడి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.రాబోయే లోక్సభ ఎన్నికలలో అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడ్డి ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ కౌన్సిలర్లు కొండపల్లి నిఖిల దిలీప్ రెడ్డి మామిడి గౌరయ్య ధరావత్ రవి జాటోత్ మకట్లాల్ లక్ష్మి ధారావత్ నీలాబాయి కుంభం రేణుక బచ్చల కూరి శ్రీను ఎలిమినేటి అభినయ్ మాలోత్ కమల అనేపర్తి రాజేష్ చిరివెళ్ల లక్ష్మీకాంతమ్మ రాపర్తి శ్రీనివాస్ గౌడ్ అనంతుల యాదగిరి గౌడ్ ఎస్కే జహీర్ జ్యోతి శ్రీవిద్య గండూరి రాధిక రమేష్ నామ అరుణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ జిల్లా నాయకులు కొండపల్లి దిలీప్ రెడ్డి గండూరి రమేష్ కుంభం రాజేందర్ రుద్రంగి రవి రాపర్తి సైదులు రాపర్తి లచ్చయ్య అనంతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం



నిడమనూరు,ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి):హానేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం సభ్యులు గత రెండు రోజులుగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని పలు ప్రాంతాలను సందర్శించి పరిశీలిస్తున్నారు. దీనిలో భాగంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం , భద్రత , నీటి వినియోగం, విద్యుత్ ఉత్పత్తి లాంటి పలు అంశాలపై పూర్తి నివేదికను తయారు చేస్తున్నారు. దీనిపై బుధవారం నాగార్జునసాగర్ ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జెన్కో చీఫ్ ఇంజనీర్ మంగేష్ కుమార్ ఆధ్వర్యంలో జెన్కో సమావేశ మందిరంలో రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో సాగర్ జలాశయంలో పూర్తిస్థాయి నీటిమట్టం ఉన్నప్పుడు ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో ఎంత మేరకు విద్యుత్ ఉత్పత్తి అవుతున్నది. ఎంత పరిమాణంలో నీటిని వినియోగిస్తున్నాం, ప్రధాన జల విద్యుత్ కేంద్రంలో రివర్స్ బుల్ టర్ బండ్ల పనితీరు, రివర్స్ బుల్ టర్బైన్లు పనిచేస్తున్నప్పుడు జలాశయంలోకి నీటిని పంపే ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు తలెత్తుతున్నాయా లాంటి పూర్తి వివరాలను సంబంధిత జెన్కో అధికారులను అడిగి తెలుసు కున్నారు.ఈ సమావేశంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం చైర్మన్ ప్రస్తుత సీడబ్ల్యూసీ డైరెక్టర్ రమేష్ కుమార్, సీడబ్ల్యూసీ డైరెక్టర్ ఆశిష్ కుమార్, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ డైరెక్టర్ మహేంద్రసింగ్, స్టేట్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చీఫ్ ఇంజనీర్ కుమార్ , స్టేట్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎస్ ఇ మురళీకృష్ణ ,నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్ మహమ్మద్ జిషన్, నేషనల్ డ్యాన్స్ సేఫ్టీ అథారిటీ సాంకేతిక నిపుణులు రాకేష్ తదితరులు ఉన్నారు. కాగా ఈ బృందం సాగర్ సందర్శనలో భాగంగా ప్రపంచంలోనే రెండవ పురావస్తు ఐలాండ్ మ్యూజియం అయినా నాగార్జునకొండను సందర్శించారు.

## కన్నుల పండువగా శ్రీదేవి భూదేవి సమేత

# శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణ మహెూత్సవం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం గుట్టపై వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం వసంత పంచమి పర్వదినాన స్వామివారి 44వ వార్షిక శాంతి కళ్యాణ మహెూత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. కలియుగ వరదుడిగా, కోరిన కోర్కెలు ఈడేర్చే భక్తవత్సలుడిగా కొలువై ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రసిద్ధి చెందింది. ప్రతి ఏటా ఆనవా యితిగా నిర్వహించే కళ్యాణ మహెూత్సవ క్రతువును తిరుమల తిరుపతి వైకానస ఆగమశాస్త్ర సాంప్రదాయం ప్రకారం గుంటూరు కు చెందిన పండితుడు బుర్ర అనంతాచార్యులు,వారి శిష్య బృందం చే కళ్యాణ మహెూత్సవాన్ని వేడుకగా జరిపించారు. ఈ కార్యక్రమాన్నివీక్షించి పునీతులయ్యేందుకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు.అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.





పలువురు ప్రముఖులు హాజరు:- వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవానికి మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు కుటుంబ సభ్యులతో హాజరయ్యారు.జెడ్పిటిసి తిప్పన విజయసింహా రెడ్డి,మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తనయుడు, బి ఎల్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ సాయి ప్రసన్నకుమార్ రెడ్డి,ప్రముఖ వైద్యులు, ఆలయ కమిటీ చైర్మన్ టి. శరత్ బాబు తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రత్నగిరి రావు, తలసీల ప్రశాంత్, శంకర్, కుక్కడపు రామ్మూర్తి, చిల్లంచర్ల శ్రీనివాస్, సత్యనారాయణ, రాంబాబు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి గ్రామంలో డ్రైనేజీ సిసిరోడ్ల నిర్మాణాన పనులకు శంకుస్థాపన

**అనంతగిరి మండల అధ్యక్షుడు ముసుగు శ్రీనివాస్ రెడ్డి**

కోదాడ రూరల్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) అనంతగిరి గ్రామ అభివృద్ధి పనుల కోసం మన స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి. ప్రవేశపెట్టిన 25 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో గుట్ట మీద ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం నందు సిసి రోడ్ల నిర్మాణా పనులకు మరియు గ్రామ డ్రైనేజీ నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ముసుగు శ్రీనివాస్ రెడ్డి. ఆయన మాట్లాడుతూ మన అనంతగిరి మండలంలో నా చేతులు మీదుగా పలు అభివృద్ధి పనుల కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషంగా ఉంద



న్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్. బానోత్ బాబు నాయక్, గ్రామ సర్పంచ్ వెన్నెపల్లి. వెంకటేశ్వర్లు, డేగ కొండలు, కొండపల్లి



వాసు, సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## కోదాడ రూరల్ సిఐగా రజిత రెడ్డి బాధ్యత స్వీకరణ

కోదాడ రూరల్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి): కోదాడ రూరల్ సిఐ గా రజిత రెడ్డి బుధవారం లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ లో జోన్2 లో విఆర్ లో ఉన్న ఆమె బదిలీల్లో భాగంగా కోదాడకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ రామకృష్ణ రెడ్డి బదిలీ పై మునగాల బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. అందరి సహకారంతో మండలం లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి



చేస్తానన్నారు. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రూరల్ సిఐ ని కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి, అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్, చిలుకూరు ఎస్సై రాంబాబు గౌడ్, మేళ్లచెరువు ఎస్ఐ పరమేష్, స్థానిక సిబ్బంది ఘనంగా అభినందించారు.

## మహిళా సంక్షేమ అధికారిగా కృష్ణవేణి నియామకం

భువనగిరి,ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా,శిశు ,దివ్యాంగుల సంక్షేమ అధికారిగా బాధ్యతలు చేపట్టినకృష్ణవేణి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే ని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తరపున దివ్యంగులకు మహిళలకు యాదాద్రి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు అందెటట్లు చేస్తానని అన్నారు.



## కోదాడ డిఎస్పీగా మామిళ్ళ శ్రీధర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

కోదాడ టౌన్ , ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి: కోదాడ డీఎస్పీగా మామిళ్ళ శ్రీధర్ రెడ్డి బుధవారం డిఎస్పీ కార్యాలయంలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. నల్గొండ డీఎస్పీగా పనిచేస్తున్న ఆయన ఇటీవల బదిలీల్లో భాగంగా కోదాడకు వచ్చారు ఇక్కడ పనిచేస్తున్న డిఎస్పి ప్రకాష్ బదిలీ పై ఆదిలాబాద్ వెళ్లారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. అందరి సహకారంతో డివిజన్లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఎస్పి మామిళ్ళ శ్రీధర్ రెడ్డిని సభ్యుని పరిధిలోని సిఐలు పట్టణ సీఐ రాము, రూరల్ సిఐ రామకృష్ణారెడ్డి, మునగాల సిఐ వీర రాఘవులు, హుజూర్నగర్ సిఐ చరమందరాజు, సబ్



డివిజన్ పరిధిలోని ఎస్ఐలు ,స్థానిక సిబ్బంది ఘనంగా అభినందించారు.



# గ్రామాల అభివృద్ధే ధ్యేయం

**త్రిపురారం ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి**

**లచ్య తండాలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం**

త్రిపురారం, ఫిబ్రవరి14(ప్రజాజ్యోతి): గ్రామాల అభివృద్ధే ధ్యేయమని త్రిపురారం ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి ,జెడ్పీటీసీ భారతి భాస్కర్ నాయక్ లు అన్నారు.బుధవారం త్రిపురారం మండల పరిధిలోని లచ్య తండాలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరైన రూ.15లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు త్రిపురారం ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి ,జెడ్పీటీసీ భారతి భాస్కర్ నాయక్ లు శంకుస్థాపన చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి తగిన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లక్ష్మి అనిల్ నాయక్ , తాజా మాజీ సర్పంచ్ మంగ్త నాయక్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి , మాటూరు తాజా మాజీ సర్పంచ్ పందు నాయక్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చందు ,ఉప అధ్యక్షుడు రమేశ్ , బాలాజీ ,గ్రామ ప్రజలు ,తదితరులు, పాల్గొన్నారు.

## అడ్డగూడూరు ఎంపీడీవోగా శంకరయ్య బాధ్యతలు స్వీకరణ



అడ్డగూడూర్ ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి న్యూస్ ౧–: అడ్డ గూడూరు మండల పరిషత్ అభివృద్ధి ఎంపీడీవో గా బుధవారం పి శంకరయ్య బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ ఎంపీడీవో గా పనిచేసిన ఎల్ చంద్రమౌళి నల్గొండ జిల్లాకు బదిలీ అయ్యారు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం ఎంపీడీవో గా పనిచేసి ఇక్కడకు శంకరయ్య వచ్చారు అడ్డగూడూరు మండల పరిషత్ పరిధిలోని అధికారులను సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు

## అంగన్వాడి సెంటర్లో పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమం



నాంపల్లి,ఫిబ్రవరి,14(ప్రజాజ్యోతి):మండలంలోని పసునూరు గ్రామంలో అంగన్వాడీ సెంటర్ లో బుధవారం పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్ వైజర్ జారు శశికళ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అక్షరాబ్యాసంపై పిల్లల తల్లులకు అవగహన, ప్రాముఖ్యత గురించి వివరించారు.పిల్లల చేత అక్షరాలు దిద్దించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శాంత కుమారి, అరుంధతి కౌసల్య, ఆయమ్మ శారద,తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రావణ్ కుమార్ యాదవ్

మఠంపల్లి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి: మఠంపల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రామాంజనేయులు కాంగ్రెస్ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రవణ్ యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు శ్రీనివాస్, మాజీ వార్డ్ నెంబర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ద్వారా మిడిసిన మెట్ల కృష్ణయ్య కుటుంబానికి ఆర్థిక చేయూత

గరిడేపల్లి ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని పొనుగోడు గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ నిరుపేద కుటుంబం మిడిసినమెట్ల కృష్ణయ్య దశ దిన కర్మ ఖర్చులకు వారి కుటుంబానికి జోగు పిచ్చిరెడ్డి(జెపిఆర్ )ఫౌండేషన్ ద్వారా 10,000 ఆర్థిక సాయం అందించినట్లు కోశాధికారి జోగు అరవింద్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పొనుగోడు గ్రామ మాజీ ఉపసర్పంచ్ గంద్ర సైదిరెడ్డి, బాల్తు వెంకటేశ్వర్లు, చందా సైదిరెడ్డి,సుందరి శ్రీనివాస్,అనంతు చంద్రయ్య, సద్దల ఆదిరెడ్డి, ఎసి రెడ్డి నాగిరెడ్డి, ఫకీర్,ఎస్ కే.జానీ, గంద్ర సోమిరెడ్డి, కుర్రి.వెంకన్న నందిపాటి సామ్రాట్ ,మిడిసిన మెట్ల రాంబాబు, మల్లికంటి కార్తీక్ ,నేలపట్ల పిచ్చయ్య రవి ,అశోక్,మిడిసిన మెట్ల శివ, రామకృష్ణ,%ంని% రఫీ ,నందిపాటి సైదులు, గ్రామ పెద్దలు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



# వన్ టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన పి.ఎన్.డి ప్రసాద్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ ఒకటవ పట్టణ ఇన్స్పెక్టర్ గా పి నాగ దుర్గాప్రసాద్ బుధవారం విధుల్లో చేరారు. ఇదే స్టేషన్లో గతంలో సిఐగా విధులు నిర్వహించిన రాఘవేందర్ సైఫాబాద్ కు బదిలీపై వెళ్లడం తో ఆ స్థానం లో నల్లగొండలో విధులు నిర్వహిస్తున్న పి.ఎన్.డి ప్రసాద్ బదిలీపై వచ్చారు. సబ్ ఇన్స్పెక్టర్ గా మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని వాడపల్లి పోలీస్ స్టేషన్లో ఉద్యోగంలో చేరిన ఆయన ఆపై కోదాడ,శాలిగౌరారం, తదితర స్టేషన్ల లో విధులు నిర్వహిస్తూ నల్గొండ సిసిఎస్ సిఐగా పదోన్నతి పొందారు.ఆపై నల్గొండ టూ టౌన్ సిఐ గా వున్న ఆయన మిర్యాలగూడ వన్ టౌన్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, సిబ్బంది సహకారంతో వన్ టౌన్ పరిధిలో శాంతి



భద్రతలకు విఘాతం కలగకుండా విధులు నిర్వహిస్తానన్నారు. వన్ టౌన్ పరిధిలో జరిగే అక్రమాలపై, అసాంఘిక కార్యక్రమాలపై సమాచారం ఉన్నట్లయితే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. చట్ట వ్యతిరేక పనులు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. బాధ్యతలు స్వీకరించిన సిఐ కి స్టేషన్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికి, అభినందించారు.

### సామాజిక స్పూర్తితో రండి

తనను కలిసి, అభినందనలు తెలిపేందుకు వచ్చేవారు బొకేలు,శాలువాలు కాకుండా... పేద విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలు పెన్నులు తీసుకురావాలని సి ఐ పి యన్.డి ప్రసాద్ కోరారు.

## భువనగిరి నూతన కమిషనర్‌గా రామాంజుల రెడ్డి నియామకం



భువనగిరి,ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ మున్సిపాలిటీ కమిషనర్ గా పి.రామాంజుల రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పట్టణ ప్రజల సమస్యలు పరిష్కారం చేసే దిశగా కృషి చేస్తానని ప్రజలందరు పట్టణ అభివృద్ధి లో భాగస్వామ్యం అయి సహకరించాలని కోరారు.

## ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టు అప్రజాస్వామికం

### భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి కొండమడుగు రాజు



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం జన్వాడలో ఎస్సిల ఇండ్లలోకి చొరబడి వారిని గాయపరిచి ఇంటిని ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలని బాధితుల పక్షాన ప్రశ్నించినందుకు బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టు అప్రజాస్వామికం అని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇన్చార్జి కొండమడుగు రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్వాడలో జరిగిన సంఘటనకు ప్రబుత్వమే బాధ్యత వహించి ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ను బేషరతుగా రిలీజ్ చేసి జన్వాడా ఘటన పై వెంటనే జ్యుడిషియల్ ఎంక్వైరీ జరిపించి నిందితులను శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని డిమండ్ చేశారు.

## ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షునికి సన్మానం

నాగారం ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి. ఇటీవలే సూర్యపేట జిల్లా నూతన ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడిగా ఎన్నికైన నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన ఆలకుంట్ల బాలకృష్ణను బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు సాల్వతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫణిగిరి గ్రామం నుంచి జిల్లా స్థాయి నాయకుడిగా ఎదగడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతి వీరమల్లు పానుగంటి నరసింహారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రామిరెడ్డి నాగు వెంకన్న లక్ష్మి కాంత్ శేఖర్ రెడ్డి సత్తయ్య గట్టు రవి మందుల వెంకన్న శ్రీను బాలరాజు లింగయ్య రమేష్ అశోక్ బాబేష్ తదితరులు పాల్గొన్నారు.



## హోంగార్డు మెరుగు నవ కిషోర్ కుటుంబ సభ్యులకు రెండు లక్షల ఆర్థిక సహాయం



నార్కట్ పల్లి నవంబర్ 14( ప్రజా జ్యోతి) తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం నిర్వహించిన చలో నల్గొండ బహిరంగ సభకు హాజరైన బి ఆర్ ఎస్ నేత సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత కారు ఢీకొని మృతి చెందిన నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు కిషోర్ మృతదేహాన్ని మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సందర్శించి కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మల మోహన్ రెడ్డి, వేముల పుష్పక్క, ఎల్లారెడ్డిగూడెం ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్కి శంకరయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ... ఒకరికి తీవ్ర గాయాలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని తడకముల క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు బైకులు ఢీ కొని 55 సంవత్సరాల రాపోలు మహేష్ తీవ్రంగా గాయపడిన సంఘటన జరిగింది. బాధిత కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. శెట్టిపాలెం లక్ష్మీ మోడ్రన్ రైస్ మిల్లు లో పనిచేస్తున్న రాపోలు మహేష్ యధావిధిగా తన టీవీఎస్ బైక్ పై ఇంటికి వెళుతున్న క్రమంలో భరత్ అనే యువకుడు సిబిజెడ్ బైక్ పై అతివేగంగా రాంగ్ రూట్ లో వచ్చి ఢీకొట్టడంతో మహేష్ తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానిక ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ మలక్ పేట యశోద ఆస్పత్రికి తరలించారన్నారు. బాధితుల బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్ టౌన్ పోలీసులు తెలిపారు.

## గురుకుల పీజీటీ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన సోమిరెడ్డి జాన్ రెడ్డి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14, ( ప్రజా జ్యోతి ): తెలంగాణ ప్రభుత్వం గత శుక్రవారం ప్రకటించిన 2023 గురుకుల పీజీటీ ఫలితాల్లో మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడెం కాలనీ కి చెందిన సోమిరెడ్డి జాన్ రెడ్డి ( హల్ టికెట్ నెంబర్:2301026630) స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. గురుకులాల ఇంగ్లిష్ విభాగంలో జాన్ రెడ్డి కి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వచ్చింది. పట్టణ వాసి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం పట్ల పలువురు విద్యావేత్తలు, ప్రజా ప్రతినిధులు, అభినందనలు తెలిపారు.





## మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్‌పై తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

తిరుమలగిరి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) : రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ టీవీ చానల్ లో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పరుషపదజాలంతోదుర్భాషలాడినందుకు గాదరి కిషోర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేదారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్ మాజీ వైస్ ఎంపీపీ సుంకర జనార్ధన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దాచేపల్లి వెంకన్న తిరుమణి యాదగిరి కౌన్సిలర్ భాస్కర్ రాము గౌడ్ మాసంపల్లి మోహన్ చంటి తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 20న టియుడబ్ల్యూజే ఐజేయు సూర్యాపేట జిల్లా సర్వసభ్య సమావేశం

### జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి రావాలి

### టీయూడబ్ల్యూజేఐజేయు నాయకుల పిలుపు

తిరుమలగిరి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) : ఫిబ్రవరి 20న తుంగతుర్తి లోని సిరి ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు జరిగే సూర్యాపేట జిల్లా టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా సర్వసభ్య సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు తరలిరావాలని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోల నాగేశ్వరరావు, డాక్టర్ బంటు కృష్ణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు మిక్కిలినేని శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గింజల అప్పిరెడ్డి,శంకరమంచి రవీందర్ శర్మ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శి బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయ కుమార్, జర్నలిస్టులపై దాడుల నిరోధక కమిటీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాదే రాము,కోదాటి విక్రమరావు లు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. జర్నలిస్టుల హక్కుల కోసం టి యు డబ్ల్యూజే ఐజేయు అహర్నిశలు కృషి చేస్తుందని వారు వివరించారు. రాష్ట్ర మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కాబడిన విరహత్ అలీ,ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ, సూర్యాపేట జిల్లాలోని శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారని వారు పేర్కొన్నారు. జర్నలిస్టులు కూడా సకాలంలో సమావేశానికి హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు.లి

# నాంపల్లి కస్తూరిబా గాంధీ పాఠశాల ఆకస్మిక తనిఖీ

**నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి**

**విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి**

**మధ్యాహ్నం భోజనం పరిశీలన**





నాంపల్లి,ఫిబ్రవరి,14(ప్రజా జ్యోతి):మండల కేంద్రంలో స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల బోధనా అభ్యసన ప్రక్రియలు, పాఠశాలలో సమాకుర్చుతున్న సదుపాయల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మధ్యాహ్న భోజనం పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు మార్చి 18నుంచి ప్రారంభం అవుతున్నట్లు తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని బట్టి ప్రణాళిక ఏర్పాటు చేసుకొని పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థుల100 శాతం ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల విద్యా, ఆరోగ్యం, రక్షణ విషయంలో సిబ్బంది అందరూ పూర్తిస్థాయిలో బాధ్యత వహించాల్సిందిగా సూచించారు.10 జీపీఏ సాధించే దిశగా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వాల్సిందిగా బోధన సిబ్బందికి సూచించారు.పదో తరగతి విద్యార్థులకు, ఇంటర్మీడియట్ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ మార్కులు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాల్సిం దిగా మార్గనిర్దేశకం చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ నాంపల్లి పాఠశాల ప్రత్యేక అధికారిని డి విజయశ్రీ , పిజిసిఆర్టి లు మల్లీశ్వరి,రేవతమ్మ,మమత, సిఆర్టి లు శ్రీలత,లలితవాణి, జానీ బేగం,రేవతి, క్రాఫ్ట్ టీచర్ ఆరుద్ర, బోధ నేతల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పోచంపల్లి ఎమ్మార్వోగా శ్రీకాంత్ రెడ్డి



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి): మండల నూతన ఎమ్మార్వోగా బేగంపేట శ్రీకాంత్ రెడ్డి బుధవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రంగారెడ్డి జిల్లా నుండి బదిలీపై బేగంపేట శ్రీకాంత్ రెడ్డి ఇక్కడికి రావడం జరిగింది. ప్రస్తుత ఎమ్మార్వో విరభాయి బదిలీపై హైదరాబాద్ జిల్లాకు వెళ్లడం జరిగింది.

## మిర్యాలగూడ డిఎల్ పిఓగా భాధ్యతలు చేపట్టిన రాఘవరావు



మిర్యాలగూడ, ఫిబ్రవరి 14, ( ప్రజా జ్యోతి): మిర్యాలగూడ డివిజనల్ పంచాయతీ అధికారిగా మైనేని రాఘవరావు బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు చేపట్టిన బదిలీల్లో భాగంగా ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ధనావత్ ప్రతాప్ నాయక్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డి ఎల్ పి ఓ గా పనిచేస్తున్న రాఘవరావు బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో పంచాయతీరాజ్ చట్టాలను అనుసరించి పని చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయనను కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ కోడి రెక్క మధు, జూనియర్ అసిస్టెంట్ %ూ% శ్రీకాంత్,టైపిస్ట్ సయ్యద్ గులాం అలీ తదితరులు అభినందించారు. టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో :- మిర్యాలగూడ నూతన డిఎల్పిఓగా బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన మైనేని రాఘవరావును జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్షులు చింతల రవికుమార్, అసోసియేటెడ్ అధ్యక్షులు కోడి రెక్క రాజేందర్ ఆధ్వర్యంలోని సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.వారి వెంట సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి డాకు నాయక్ తదితరులున్నారు.

# పాము కాటుకు గురైన వ్యక్తికి దొరకని వైద్య సహాయం

**పది దాటిన పత్తాలేని వైద్య సిబ్బంది...**

**నిరీక్షిస్తూ విలపిస్తున్న రోగులు...**

**విధులు నిర్వహిస్తున్న ఫార్మాసిస్టు రాణి.....**



మోతె ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి ): అత్యవసర సమయంలో ప్రజలకు ఇరువై నాలుగు గంటలు వెచ్చించి ఉండాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గ్రామీణ ప్రాంతాల నుండి వైద్యం కోసం వచ్చే ప్రజలందరికీ వైద్య సేవలు అందించవలసిన సిబ్బంది. ఉదయం పదిగంటలు దాటిన విధుల్లోకి రాకుండా ఆస్పత్రి తాళాలు తీయకుండా ఉన్న సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లో వెళ్లగా మోతె మండల కేంద్రానికి చెందిన గురిజాల ఎల్లయ్య అరువై సంవత్సరాలు వయోవృద్ధుడు పాము కాటుకు గురై వైద్య సహాయం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లగా 10 గంటల సమయం దాటిన వైద్య సిబ్బంది.

కానీ వైద్య అధికారి కూడా రాకపోవడంతో పాముకాటుకు గురైన వ్యక్తికి, రోగులకు సకాలంలో వైద్యం అందక ఆవేదన వ్యక్తం చెందుతుందన్నారు. మారుమూల ప్రాంతం నుండి వచ్చిన వారు తిరిగి ప్రయాణం చేస్తున్నారు. పేరుకు మాత్రమే 24 గంటలు వైద్య సదుపాయం అని చెప్తున్నారు కానీ 24 గంటలు ఎవరు ఉండాలని మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చిన రోగులు చర్చించు కుంటున్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరివేక్షణ చేయడంలో జిల్లా వైద్య అధికారి అలసత్వం ఉండడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్య అధికారి సమయపాలన పాటించకపోవడంతో సిబ్బంది కూడా సరైన సమయానికి రాకుండా విధులు సక్రమంగా నిర్వహించకుండా దూర ప్రాంతంలో నుండి వైద్య సేవల కోసం వచ్చే వారికి ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం వైద్య సేవలు అందించాలని ఈ నిర్లక్ష్యం ఇలాగనే కొనసాగితే ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పోతుందని నేను రాను బిడ్డ సర్కార్ దవాఖాన కు అనే నానుడిని గుర్తు చేసుకునే పరిస్థితిని తీసుకురావద్దని చెప్పారు . వైద్య అధికారి, సిబ్బంది అలసత్వాన్ని జిల్లా వైద్యాధికారి పర్యవేక్షించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పట్టిన ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలని అలసత్వం అనే జబ్బుకు విరుగుడు సూది మందు ఇస్తారో లేదో చూడాలి మరి






## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

తిరుమలగిరి ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి) : తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో సుమారు 20 కోట్లతో నిర్మాణం అవుతున్న పలు అభివృద్ధి పనులను బుధవారం నాడు పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ పోతరాజు రజని రాజశేఖర్. ఈ సందర్భంగా నూతన మున్సిపల్ కార్యాలయ నిర్మాణ పనులు వైకుంఠధామం, కమ్యూనిటీ హాల్ ,డంపింగ్ యార్డ్. అనంతారం నందపురం మధ్యలో నిర్మిస్తున్న కల్వర్టును పరిశీలించారు.. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ



అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని కోరారు ఈ కార్య క్రమం లో మున్సిపల్ ఏఈ సురేష్. వర్క్ ఇన్స్పెక్టర్ యాకస్వామి సిబ్బంది, ఖదీర్ పరుశురాం, రాములు తదితరులు పాల్గొన్నారు

## పోచంపల్లి ఎంపిడిఓగా రాపర్తి భాస్కర్



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి): మండల నూతన ఎంపీడీవోగా రాపర్తి భాస్కర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు సన్మానించారు. ఎంపీడీఓ బదిలీపై పోచంపల్లి వచ్చారు. అలాగే ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో బాలశంకర్ బదిలీపై రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఎంపీడీవోగా వెళ్లడం జరిగింది.

## మిర్యాలగూడ రెండవ పట్టణ సిఐగా పి.నాగార్జున

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ రెండవ పట్టణ సిఐ గా పిన్నెని నాగార్జున బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సిఐ గా పనిచేసిన నరసింహారావు బదిలీపై ఐజీ కార్యాలయం కు వెళ్లడంతో ఆయన స్థానంలో జిల్లా సైబర్ క్రైమ్ బ్రాంచ్ లో పనిచేస్తున్న నాగార్జున టూ టౌన్ సిఐ గా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా కాపాడుతానని, అసాంఘిక కార్యక్రమాలను అణిచివేస్తానన్నారు. బాధ్యతలు చేపట్టిన సిఐ సాదరంగా స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.



# మిర్యాలగూడలో ఈనెల 23న సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్



మిర్యాలగూడ, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి): గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు మిర్యాలగూడ నియోజకవర్గంలో ఈనెల 23న నిర్వహించనున్నట్లు డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, బిజెపి మిర్యాలగూడ నియోజకవర్గ కన్వీనర్ బానవత్ రతన్ సింగ్ నాయక్ లు తెలిపారు.బుధవారం స్థానిక బంజారా భవన్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బంజారాలు అతి పవిత్రంగా పూజించే సేవాలాల్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని తండాలు,గూడెంల నుండి బంజారాలు తరలిరావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బంజారా భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి బంజారా భవన్ లో మహాభోగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రి,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు హాజరు అవుతారని ప్రజలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలనికోరారు. కార్యక్రమంలో చిట్టిబాబు,రవితేజ, మాన్య నాయక్, సిద్దు నాయక్, నాగు నాయక్,రవి నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,తిరుపతి,కృష్ణకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి ఎంపీడీవోగా ఝాన్సీ లక్ష్మీబాయి



తుర్కపల్లి మండలం, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి) : తుర్కపల్లి మండల నూతన ఎంపీడీవో గా ఝాన్సీ లక్ష్మీబాయి బుధవారం బాధ్యతలు స్వీకరించారు . ఈ సందర్భంగా కార్యాలయ పర్యవేక్షకులు ఇన్నారెడ్డి పూర్తి బాధ్యతలు ఆమెకు అప్పగించారు. సాధారణ లోక్ సభ 2024 ఎన్నికల దృశ్య తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రస్థాయిలోని ఎంపీడీవోలను బదిలీ చేశారు. బదిలీ సందర్భంగా నూతన ఎంపీడీవోలకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేశారు .ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, టైపిస్ట్ మెరుగు సుదర్శన్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎస్సై ని కలిసిన ముదిరాజ్ సొసైటీ కమిటీ సభ్యులు

మునగాల ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):మునగాల మండల నూతన ఎస్సైగా వచ్చిన బైరెడ్డి అంజి రెడ్డి నీ మునగాల గ్రామ మత్స్య సంఘ సొసైటీ కమిటీ సభ్యులు



మర్యాదపూర్వకంగా కలిసి పూల గుచ్చాన్ని అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునగాల మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, మత్స్య సంఘ సొసైటీ అధ్యక్షులు పిట్టల శ్రీను, కమిటీ సభ్యులు కంటు శ్రీను, వేట సైదారావు, వేట శివాజీ, వెంకటరామ నరసయ్య, అల్లి పాపారావు, చింతకాయల కృష్ణ, చింతకాయల కోటయ్య, చింతకాయల శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అష్టలక్ష్మి ఆలయంలో లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణోత్సవం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో నెలకొన్న శ్రీ అష్టలక్ష్మి ఆలయం లో గురువారం ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శ్రీలక్ష్మి నారాయణ స్వామి వార్ల కళ్యాణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్ష కార్యదర్శులు గుండా శ్రీనివాస్, గుడుగుంట్ల నరేందర్ లు బుధవారం తెలిపారు. జిల్లాలోనే మొదటిసారిగా మిర్యాలగూడలో అష్టలక్ష్మి ఆలయాన్ని నిర్మించామన్నారు. ఉదయం 9 గంటలకు నిర్వహించే శ్రీ లక్ష్మీ నారాయణ స్వామివార్ల వార్షిక కళ్యాణ వేడుకలకు నిర్వహిస్తామని, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



## హాలియా మున్సిపల్ కుషనర్‌గా మున్వర్ అలీ



హాలియా,ఫిబ్రవరి14(ప్రజా జ్యోతి) :హాలియా నూతన మున్సిపల్ కమిషనర్ గా మహమ్మద్ మున్వర్ అలీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన కందిమళ్ళ వీరారెడ్డి బదిలీపై భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీకి వెళ్లారు. మహబూబాబాద్ డోర్నకల్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న యండి.మున్వర్ అలీ బదిలీపై హాలియాలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని,మున్సిపల్ పరిధిలో ఎక్కడైన సమస్యలు ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకువచ్చి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ఫిబ్రవరి16నభారత్ బంద్ జయప్రదం చేయాలి- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను

నిడమనూరు, ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి): ఫిబ్రవరి16 నా నిర్వహించే కార్మికుల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను కోరారు.బుధవారం నిడమనూరులో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, సీఐటీయూ మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య లు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, నరేంద్రమోడీ అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ విధానానికి వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఐక్యంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో లో సమ్మెకు, గ్రామీణ భారత్ బంద్ కు పిలుపు నిచ్చాయని తెలిపారు. పది సంవత్సరాల మోడీ పాలన లో ప్రజలు, కార్మికులు తీవ్రంగా నష్టపోయారని, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ వనరుల ను కార్పొరేట్లకు కారు చౌకగా అప్పజెప్పుతుందని, కార్మికుల చట్టాలను కాలరాస్తుందన్నారు.వ్యవసాయ రంగంలో నల్ల చట్టాలు తెచ్చి రైతులను కూలీలుగా మార్చేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు. సమ్మెను అన్ని వర్గాల ప్రజలు, రైతులు, కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కుంచం శేఖర్, కోటి, వెంకన్న, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే



తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బ తండా చెందిన లకావత్ అరుణ గత కొంతకాలంగా అనారోగ్యంగా బాధపడుతు అత్యవసర చికిత్స కోసం హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చేరగా ఈ విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఎల్ఓసి ద్వారా చికిత్స కోసం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విషయాన్ని తిరుమలగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఎల్సోజ్ నరేష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జిమ్మిలాల్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు వారికి నియోజవర్గ యూత్ నాయకుడు గూడ నాగరాజు ఎల్ఓసిని అందజేశాడు ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు

## రాజపేట ఎంపీడీవోగా కూతల నాగవేణి



రాజపేట ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి): రాజపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బుధవారం కూతల నాగవేణి బాధ్యతలు స్వీకరించారు. వికారాబాద్ జిల్లా నుండి బదిలీపై వచ్చిన ఆమె రాజపేట ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 14, (ప్రజాజ్యోతి): గ్రామాల సర్వతోముఖాభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని మాజీ ఎంపీపీ షేక్ జిందా అన్నారు. మిర్యాలగూడ మండలంలోని గోగువారి గూడెంలో బుధవారం సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పథకాలతో గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని అన్నారు. పల్లె వాసుల కనీస సౌకర్యాలను పంచవర్ష ప్రణాళిక ద్వారా నెరవేర్చిన ఘనత కూడా కాంగ్రెస్ దే అన్నారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ అభివృద్ధినిధుల



నుండి ఐదు లక్షలు కేటాయించగా సి సి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు సారెడ్డి శంకర్ రెడ్డి, అర్జున్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ జంగా వెంకటయ్య యాదవ్, ఊట్ల వెంకటేశ్వరావు, పంచాయతీ కార్యదర్శి చందర్ నాయక్, దైద మురళీమోహన్, బొడ్డు సోమలింగం యాదవ్, నీరుడు అనిల్,కొండ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లి వడిలో ఉండాల్సిన పసిపాప ముళ్ళపొదలల్లో

# కన్న పేగే కసాయిగా మారింది

మఠంపల్లి ఫిబ్రవరి 14 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండలం సుల్తాన్ పురం తండా ఆర్ అండ్ ఆర్ పునరావస కేంద్రం వద్ద అప్పుడే పుట్టిన పసిపాపను పడవేసిన గుర్తుతెలియని వ్యక్తులు కన్న పేగె కసాయిగా మారింది.కన్న పేగు కనికరం లేకుండా చేసిందా తల్లి ఒడిలో ఉండాల్సిన పాప ముళ్ళపదలో ఉండటం చూసి ప్రతి ఒక్కరి కంటతడి పెట్టించింది ఏ తల్లి కన్నదో కానీ పురిటిలో ఉండాల్సిన పసిపాప ముళ్ళపదలో ఉండటం ప్రతి మనిషిని కలిసివేసింది వెంటనే స్థానిక డాక్టర్ సుధాకర్ ప్రథమ చికిత్స నిర్వహించి హుజూర్ నగర్ ఏరియా హాస్పిటల్ కు పంపించడం జరిగింది.అక్కడ పిల్లల డాక్టర్ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం మట్టపల్లి శివారులోని సుల్తాన్ పురం ఆరాండార్ సెంటర్ వద్ద రాత్రి పుట్టిన పసిపాపను ఎవరు ముళ్ళపదలో వదిలేశారని సమాచారం.ఆశా వర్కర్ శాంతి సమాచారంతో ఇతనే జిల్లా ఉమెన్స్ చైల్డ్ వెల్ఫేర్ అధికారుల అధికారులకు సమాచారం అందించడంతో జిల్లా నుండి వంశీ సాయి వారు సుల్తాన్ పురం తండా ఆశా కార్యకర్త వద్దకు వెళ్లి ఆ చిన్న పాపను తీసుకొని హుజూర్నగర్ హాస్పిటల్ లో చికిత్స చేస్తున్నట్లు తెలిపారు. పాపకు కంటి దగ్గర వీపుపై ముళ్ళు గుచ్చుకున్నడంతో తల భాగంలో మరియు వీపు భాగంలో కొంత గాయాలు కాగా బాగా చలికి వదిలి వెళ్లడంతో పాప ఇబ్బందిగా ఉన్నదని తెలిపారు.ప్రస్తుతం బేబీ ఆరోగ్యం నిలకడగా ఉందని అత్యవసం మైతే సూర్యాపేటకు కూడా పంపిస్తామని తెలిపారు.ఆశా కార్యకర్త తెలిపిన వివరాల ప్రకారం తమ గ్రామంలో ఉదయాన్నే ముళ్లపదల్లో బేబీ ఉన్నదన్న సమాచారం చ ర్చ జరగడంతో ఆశా వర్కర్ శాంతి కుమారుడు వెళ్లి చూసి వచ్చి ముళ్లపదల్లో బేబీ ఉన్నదని చెప్పడంతో ఉటా పుటిన ఆ బేబీని తన ఇంటికి తీసుకువచ్చి అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు.బేబీ ఎక్కడ నుండి ఎవరు తీసుకొచ్చి ఇక్కడ పడేశారో ఎవరికి తెలియడం లేదని తనకు తెలియదని తెలిపారు.







నల్లగొండ జిల్లా అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బి.రాములు నాయక్

నల్లగొండ ఫిబ్రవరి14 (ప్రజాజ్యోతి): జిల్లా పోలీస్ కార్యాలయం నల్లగొండ జిల్లా నూతన అడిషనల్ ఎస్పీగా బి.రాములు నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు అడిషనల్ ఎస్పీగా సంగారెడ్డి లో పని చేస్తూ నల్లగొండ అడిషనల్ ఎస్పీ (పరిపాలన అధికారిగా) బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జిల్లాలో వివిధ స్థాయిలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన అనుభవం ఉన్నందున జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పని చేస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పట్ల మరియు శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన అడిషనల్ ఎస్పీ ని జిల్లా పోలీస్ అధికారులు స్వాగతం పలికారు.

## నల్లగొండ సబ్ డివిజన్ నూతన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కె.శివరాం రెడ్డి

నల్లగొండ ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి): నల్లగొండ సబ్ డివిజన్ లో పనిచేస్తున్న యం. శ్రీధర్ రెడ్డి ని సూర్యాపేట జిల్లా కోదాడ సబ్ డివిజన్ కి బదిలీ చేయగా ఆయన స్థానంలో యాదాద్రి, రాచకొండ ఎ.సి.పి గా పనిచేస్తున్న కె.శివరాం రెడ్డి ని నల్లగొండ సబ్ డివిజన్ డిఎస్పీ గా కేటాయించగా బుధవారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది.



## చివ్వెంల ఎంపీడీవోగా సిహెచ్ సంతోష్ కుమార్

చివ్వెంల,ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి):చివ్వెంల మండల నూతన ఎంపీడీవో గా సిహెచ్.సంతోష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఇన్చార్జ్ ఎంపీడీవో గా పనిచేసిన ఎల్ లక్ష్మి నల్లగొండ జిల్లాకు బదిలీ కాగా వరంగల్ జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న సిహెచ్ సంతోష్ కుమార్ ఇక్కడికి బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఆయనకు సాదర స్వాగతం పలికారు.



## కృష్ణవేణి విద్యాలయంలో వసంత పంచమి వేడుకలు

చిట్యాల ఫిబ్రవరి 14(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణంలో కృష్ణవేణి విద్యాలయంలో వసంత పంచమి సందర్భంగా విద్యార్థులకు అక్షరాభ్యాసము కార్యక్రమం పాఠశాల డైరెక్టర్ కే.శ్రీధర్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా చిన్న జీయర్ స్వామి ప్రియ శిష్యులు యోగేష్ ప్రభు తో పాటు చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి ప్రధానార్చకులు శ్రీ పోతులపాటి రామలింగేశ్వర శర్మ, పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని విద్యార్థులు ప్రథమంగా తల్లిదండ్రులను పాదాభివందనం తీసుకోవాలి అలాగే తల్లిదండ్రుల తర్వాత అంతటి స్థానం పొందిన గురువుల పట్ల కృతజ్ఞతా భావంతో మెలగాలి అని అన్నారు ముఖ్యంగా పాఠశాలలో గురువులు బోధించే విద్యా బోధనను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ముఖ్యంగా ఈరోజు వసంత పంచమి అంటే చదువుల తల్లి సరస్వతీదేవి పుట్టినరోజు సందర్భంగా ప్రతి తల్లిదండ్రులు సరస్వతీ దేవి కటాక్షం తో చదువులలో రాణించాలని వసంత పంచమి రోజు అక్షరాభ్యాసం చేయించడం ఆనవాయితీగా వస్తున్నటువంటి మన యొక్క సాంప్రదాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొడ్డు యాదగిరి, పండితులు రాజేష్ శర్మ, శుభం మిత్రా, ఉపాధ్యాయులు జే మల్లేష్, మోయిన్, వరదరాజన్, శేఖర్,శ్రీనివాస్, జానకి రాములు, సత్యం, సత్యవతి, లావణ్య, పుష్పలత రాణి, బాలమణి,సంధ్య, అరుణ, రాధిక, వి జ్యోతి, ఆర్ జ్యోతి, శివాని, ప్రసన్న, సౌమ్య, రజిత, దివ్య విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కమిషనర్గా కె.వీరా రెడ్డి



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి): మున్సిపల్ కమిషనర్గా కె.వీరా రెడ్డి బుధవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ వైస్ చైర్మన్ బత్క లింగస్వామి కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు. పోలియా మునిసిపాలిటి నుండి పోచంపల్లి మునిసిపాలిటీకి బదిలీపై వచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కర్నాటి రవీందర్ గుండు మధు సామల మల్లారెడ్డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పథకం పోలీస్ కుటుంబాలకు అండ

ఎస్పి రాహుల్ హెగ్డే

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతి): పోలీస్ శాఖలో సిబ్బంది కోసం అమలు చేస్తున్న చేయూత పథకం వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నదని జిల్లా యస్.పి రాహుల్ హెగ్డే అన్నారు.సూర్యపేట జిల్లా ఆర్మడ్ రిజర్వ్ నందు పని చేస్తున్న కానిస్టేబుల్ సైదులు ఆకాలంగా మృతిచెందారు.పోలీసు కుటుంబ సంక్షేమంలో భాగంగా సైదులు కుటుంభ సభ్యులకు కు రెండు లక్షల రూపాయల



చెక్కును చేయూత పథకం ద్వారా జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పీ అందచేశారు.ఈ చేయూత పథకానికి ప్రతి నెల విరాళాలు అందిస్తున్న జిల్లా సిబ్బందిని అభినందిస్తున్నాము అని తెలిపినారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర రావు పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాంచందర్ గౌడ్,ఆర్ఎస్ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లు పట్టివేత

మోతె ఫిబ్రవరి 14( ప్రజా జ్యోతి ): మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్రాక్టర్లను ,జెసిబిలను పట్టుకున్న సంఘటన బుధవారం మోతె మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. సమీప తహశీల్దార్ ప్రకాష్ రావు తెలిపిన వివరాల ప్రకారం 6 ట్రాక్టర్లు 2 జేసిబిలను తహశీల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చి. జరిమానా వేయడం జరిగిందన్నారు. అనుమతులు లేకుండా ఎవరు మట్టి తోలిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# 16న జరిగే భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి

**తుమ్మల వీరారెడ్డి**



చిట్యాల పిబ్రవరి 14(ప్రజాజ్యోతి): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 న జరిగే కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి విజ్ఞప్తి చేశారు. చిట్యాల మండల కేంద్రంలో స్థానిక మేక లింగయ్య స్మారక భవనంలో బుధవారం నాడు జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( సిఐటియు) చిట్యాల మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలతో అచ్చా దిన్ ఆయేగా, విశ్వగురు, ఆత్మనిర్భార్ భారత్, మేక్ ఇన్ ఇండియా వంటి మోసపూరిత నినాదాలు ఇచ్చి, రాజకీయ ప్రయోజనాలు పొందిందని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, నిరుద్యోగులను మోసం చేసిందని, ప్రతి పేదవారికి 15 లక్షల రూపాయలు డిపాజిట్ చేస్తామని, మరోసారి మాయమాటలు చెప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు.

దేశ రాజధాని ఢిల్లీలో రైతులపై టీయర్ గ్యాస్, జలపిరంగుల ప్రయోగం చేసి, దుర్మార్గ చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు ఆరూరి మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం జిట్ట నగేష్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు సిరిపంగి యాదయ్య, మంకాల మల్లయ్య, మేడి శంకరయ్య, గోలి నరసింహ, మిరుదొడ్డి రాజమణి, పామనుగుల రాములు, పబ్బు సైదులు, గోపాల్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎమ్మార్వోల బాధ్యతల స్వీకరణ





చిట్యాల పిబ్రవరి 14(ప్రజాజ్యోతి): సాధారణ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల, నార్కట్ పల్లి మండలాల ఎమ్మార్వో లు బదిలీపై వెళ్లడం జరిగింది. చిట్యాల నూతన ఎమ్మార్వో గా జి కృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మల్కాజ్ గిరి జిల్లా నుండి చిట్యాలకు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న ఎమ్మార్వో దశరథ చందూరు మండలానికి బదిలీ అయ్యారు.

**నార్కట్ పల్లి......**

నార్కట్పల్లి నూతన ఎమ్మార్వో గా ఎల్ వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎమ్మార్వో పద్మ కనగల్ మండలానికి బదిలీపై వెళ్లడం జరిగింది.



## కేజీఆర్ కాలనీలో 19 బస్తాల పిడిఎస్ బియ్యం, దామరచర్లలో 26 గ్యాస్ సిలిండర్లు స్వాధీనం



మిర్యాలగూడ, ఫిబ్రవరి 14, ( ప్రజా జ్యోతి): దామరచర్ల మండలంలో పలు గ్రామాల్లో బుధ వారం సివిల్ సప్లై అధికారులు దాడులు చేసి 19 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని, 26 గ్యాస్ సిలిండర్లను స్వాధీన పరుచుకున్నట్లు సివిల్ సప్లై డిప్యూటీ తాహాశీల్దార్ జావిద్ తెలిపారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ కేజేఆర్ కాలనీకి చెందిన రామావత్ లలిత పలువురు లబ్ధిదారుల నుండి కొనుగోలు చేసి 19 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని ఇంట్లో నిల్వ చేయడంతో, పక్కా సమాచారం అందుకున్న సివిల్ సప్లై అధికారులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు దాడి చేసి బియ్యాన్ని స్వాధీనం చేసుకొని, 6 ఏ కేసు నమోదు చేసినట్లు, బియ్యాన్ని ఎమ్ ఎల్ ఎస్ పాయింట్ కు తరలించినట్లు తెలిపారు. మరో సంఘటనలో దామరచర్ల మండల కేంద్రంలో పలు హెూటళ్లు, గ్యాస్ రీఫిలింగ్ చేస్తున్న దుకాణాలపై దాడులు చేసి వ్యాపారానికి డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తుండగా, 26 సిలిండర్లను స్వాధీనం చేసుకొన్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో హాలియా సివిల్ సప్లై డిటి ముక్తార్,ఆర్. ఐ సురేందర్ సింగ్ ఉన్నారు.

## ఎంపీడీవోగా జె.వెంకటేశ్వరరావు



పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి): పెన్ పహాడ్ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన జంజనం వెంకటేశ్వర్ రావు ఇతను మర్రిగూడ మండలం నుండి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో బదిలీపై పెన్ పహాడ్ ఎంపీడీవో గా బుధవారం విధులు స్వీకరించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వేసవికాలంలో నీటి సమస్య లేకుండా స్పెషల్ ఆఫీసర్ల సహకారంతో పరిష్కరించాలని అన్నారు . ఇప్పటివరకు పెన్ పహాడ్ ఎంపీడీవో గా విధులు నిర్వహించిన తుంగతుర్తి వెంకటాచారి వనపర్తి కి బదిలీపై వెళ్ళినారు.



## కూలీల సమ్మె కరపత్రాల పంపిణీ

**జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి**

పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి): మోడీ ప్రభుత్వ%శీ% రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16 న జరిగే గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం (జిఎంపిఎస్) జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి అన్నారు. మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో బుధవారం వ్యవసాయ కూలీలకు సమ్మె కరపత్రాల పంపిణీ చేసి ఆయన వారితో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కూలీలకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి 200కోట్లు కేటాయించాలని 200 రోజులు పని దినాలు కల్పించు రోజుకి రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కార్పొరేట్ ల సంపద లక్షల కోట్ల రూపాయలు పెరుగుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం కార్పొరేట్ లకు అమ్ముకుంటూ దేశ భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తుందన్నారు. పేదలందరికీ మంచిరోజులు వచ్చాయని చెప్పిన బిజెపి ప్రభుత్వం, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారని విమర్శించారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం యువతను మోసం చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి దేశాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు లక్కపాక ముత్తయ్య, డాక్టర్ వెంకన్న, నందిపాటి జానయ్య, బొజ్జయ్య, లక్కపాక వెంకన్న, భోగరాజు సోమయ్య, సీతారాములు, సైదులు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పుల్వామా దాడిలో అమరులైన వీర జవాన్లకు ఘనంగా నివాళి

మునగాల ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి):మునగాల మండల కేంద్రంలో మునగాల జన వేదిక ఆధ్వర్యంలో పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన జవాన్లకు నివాళులు అర్పించడంతోపాటు,గవర్నమెంట్ హాస్పిటల్ నుంచి గణపవరం క్రాస్ రోడ్ వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు, చిన్నలు, పోలీస్ శాఖ వారు పాల్గొన్నారు.



## సిలిండర్‌లని సీజ్ చేసిన అధికారులు



చిట్యాల పిబ్రవరి 14(ప్రజాజ్యోతి): నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణ కేంద్రంలో పలు హెూటల్స్ టిఫిన్ సెంటర్లలో కమర్షియల్ సిలిండర్స్ బదులు డొమెస్టిక్ సిలిండర్లు వాడుతున్నారని ఫిర్యాదులు అందడంతో నల్లగొండ డిసిఎస్ఓ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నార్కట్ పల్లి డిటిసిఎస్ జ్యోతి, సిఎస్ ఆర్ ఐ లింగస్వామి లు తనిఖీలు చేసి కమర్షియల్ సిలిండర్ బదులు డొమెస్టిక్ సిలిండర్ వాడుతున్న వారిపై కేసులు నమోదు చేసి 26 సిలిండర్లను సీజ్ చేయడం జరిగింది. హెూటల్స్ టిఫిన్ సెంటర్స్, లలో కమర్షియల్ సిలిండర్ వాడాలని డొమెస్టిక్ సిలిండర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కోదాడ మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో నూతన చైర్ పర్సన్ సామినేని ప్రమీలకు సన్మానం





కోదాడ టౌన్ , ఫిబ్రవరి 14 ,(ప్రజా జ్యోతి): కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు ఎస్ కే బాజన్ ఆధ్వర్యంలో కోదాడ మున్సిపాలిటీకి నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు లకు బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా అభినందనలు తెలిపారు. పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం బదిలీపై వెళుతున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ కు పూలమాలలు శాలువాలతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు మధార్ సాహెబ్, షాబోద్దీన్, కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇజాజ్ కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు అలీ భాయ్ , ఖాసిం భాయ్, కోదాడ ముస్లిం మైనారిటీ ఉపాధ్యాయులు నజీర్ ,ఖాదర్, దాదావలి ,ఖలీల్, ముస్తఫా, బాబా, జహీర్ ,అమ్మద్, అశు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ



పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 14(ప్రజా జ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డును కేంద్రం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని, కార్మికులు ఎంతో పోరాడి సాధించుకున్న చట్టాలను కాలరాస్తుందని ఆ చట్టాలను రద్దుచేస్తూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికులను పొట్ట కొట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. మరొక పక్క కార్పొరేట్ శక్తులకు వేల కోట్ల రూపాయలు రాయితీ కల్పిస్తూ కార్మికులకు మాత్రం వారు సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తూ వారిని అప్పుల ఊబిలోకి నెట్టే ప్రయత్నం చేస్తుందని, కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఎస్కే భాష, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, సయ్యద్ ఆలీ,భాష, మీరాభి, హనుమంతు, జాన్బి , జాన్, నాగమ్మ, లాలు, సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## అంతర్గత సిసి రోడ్లుకు శంకుస్థాపన

### ఎంపిపి యలక బిందు నరేందర్ రెడ్డి

మునగాల ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి): గ్రామాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని ఎంపిపి యలక బిందు నరేందర్ రెడ్డి అన్నారు.

మండల పరిధిలోని జగన్నాధపురం, గణపవరం గ్రామాల్లో బుధవారం ఉపాధి హామీ పథకం నిధుల నుండి 8 లక్షల వ్యయం తో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎంపిపి యలక బిందు నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నలమాద మాల్సూర్, అమరబోయిన మట్టయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లయ్య, సూరేపల్లి రమేష్, నారాయణ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విజయలక్ష్మి,గర్వయ్య, పలు గ్రామాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ ఏసీపీ గా పటోళ్ల మధుసూదన్ రెడ్డి నియామకం

చౌటుప్పల్ ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి న్యూస్ ): యాదాద్రి భువనగిరి జిల్లా రాచకొండ కమిషనరేట్ చౌటుప్పల్ మండల నూతన ఏసీపీ గా పటోళ్ల మధుసూధన్ రెడ్డి ని నియమించిన రాచకొండ సీపీ ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడటానికి చౌటుప్పల్ పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే అనుమాన స్పదంగా ఎవరైనా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.







## వేర్వేరు ఘటనలలో ఇద్దరు మృతి

మునగాల ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి): మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామానికి చెందిన రావు పెద్ద రామిరెడ్డి వయసు (48) ఇతను తేది 13-02-2024 న ఇంటి ఎదురుగా ఉన్న రాపోలు మన్నెమ్మ ఇంట్లో కరెంటు రిపేర్ చేస్తుండగా సాయంత్రం 6:గ,ల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ గురై మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు మునగాల ఎస్సై బైరెడ్డి అంజిరెడ్డి తెలిపారు.

### గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

మునగాల మండలంబరకతుగూడెం గ్రామానికి చెందిన మండవ నరసయ్య అనే వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ జీవితం మీద విరక్తి వచ్చింది. తేది 2-2-2024 రోజున రాత్రి 10:00 సమయంలో గడ్డి మందు తాగడంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ తెల్లవారుజామున 3.30 గంటల సమయంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భార్య భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపినారు

## మునగాల మండల ఎంపీడీవోగా కె.రమేష్



మునగాల ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి): మునగాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎం పీ డీ ఓ) గా కె .రమేష్ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తానని ఆయన అన్నారు.

## పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండాలి

### ఎస్ఐ పెరిక రవీందర్



పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 14 (ప్రజా జ్యోతి): పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉండాలని,ఎస్ ఐ పెరిక రవీందర్ అన్నారు. బుధవారం పెన్పహాడ్ పోలీస్ స్టేషన్ లో ప్రజాజ్యోతి క్యాలెండర్ డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న సమాజంలో ఆటకులు మారుతున్నారని వారి సమస్యలు తీర్చే విధంగా పత్రికలు కృషి చేయాలని అన్నారు. అనంతరం ప్రజా జ్యోతి క్యాలెండర్ డైరీ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, కానిస్టేబుల్ బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది, ప్రజా జ్యోతి విలేఖరి కీర్తి యలమంచయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## సైన్స్ సెమినార్‌లో మదర్ థెరిసా పాఠశాల విద్యార్థినికి రాష్ట్రస్థాయి ప్రథమ అవార్డు



భువనగిరి ఫిబ్రవరి 14 (ప్రజాజ్యోతిన్యూస్) : భువనగిరి పట్టణం లోని మదర్ తెరిసా పాఠశాల కు చెందిన 9వ తరగతి విద్యార్థిని శ్రేయ సురేష్ కి సైన్స్ సెమినార్ లో రాష్ట్ర స్థాయి ప్రథమ అవార్డు లభించిందని పాఠశాల కరెస్పాండంట్ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన సందర్భంగా తృణ ధాన్యాలు,ఆరోగ్యం సుస్థిర భూమి,అనే అంశంపై జనవరి 24న ఆన్లైన్ ద్వారా నిర్వహించిన సెమినార్ ఫలితాలను గురువారం ఎస్ సీ ఈ,ఆర్టీవెల్లడించిందని తెలిపారు. తమ పాఠశాల విద్యార్థిని కి రాష్ట్ర స్థాయి మొదటి అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అవార్డు అందుకున్న విద్యార్థినికి యాదాద్రి భువనగిరి జిల్లా విద్య శాఖః అధికారి నారాయణ రెడ్డి మరియు ఎం ఈ ఓ నాగవర్ధన్ రెడ్డి,జిల్లా సైన్స్ అధికారి భరణి కుమార్ అభినందనలు తెలిపారు. అలాగే యాదాద్రి జిల్లా విద్య శాఖ అధికారి మాట్లాడుతూ మదర్ తెరిసా పాఠశాల కు రాష్ట్ర స్థాయి అవార్డు రావడం మన యాదాద్రి జిల్లా కే గర్వకారణమని అన్నారు.